"he who has the GOLD... makes the rules"

## రాజలోహం... మహారాజయోగం

# బంగారం

అందం.. ఆరోగ్యం... ఐశ్వర్యాలకు సంకేతం

ఎక్కడ కొనాలి? ఎలా కొనాలి?

ఏడాదికో తులం కొనడం వెరీ ఈజీ

తులంలో తులం ఉంటుందా?

పసిడిపై ఎంత టాక్స్ కట్టాలి?

స్వర్ణంతో నవయవ్వనం నిజమేనా?

గోల్డ్ లోన్స్‌తో జర జాగ్రత్త!



**తులం బంగారం**
**లక్ష కానున్నదా?**

బంగారంపై తెలుగులో
తొలి పుస్తకం


**వాసిరెడ్డి వేణుగోపాల్**
సీనియర్ జర్నలిస్ట్, ఫైనాన్షియల్ ఎనలిస్ట్

"కనకాంగద కేయూర
కమనీయ భుజాన్వితా"
"రత్నగ్రైవేయ చింతాకలోల
ముక్తాఫలాన్వితా"

*- శ్రీలలితా సహస్రనామావళి*

"అమేధ్యాదపి కాంచనం..."

*- మనుస్మృతి*

"కనకమున్నవాడు కాముడు భీముడు
మిగుల తేజమలరి మెలగుచుండు.."

*- వేమన*

"జామ్బూనదం, శాతకుమ్భం, హాటకం,
వైణవం, శృఙ్గశుక్తిజం, జాతరూపం,
రసవిద్ధమ్, ఆకరోత్గతం చ సువర్ణమ్"

*- కౌటిల్యుడు*

# బంగారం


**వాసిరెడ్డి వేణుగోపాల్**

సీనియర్ జర్నలిస్ట్, ఫైనాన్షియల్ ఎనలిస్ట్



**వాసిరెడ్డి పబ్లికేషన్స్**

**హైదరాబాద్**

# B A N G A R A M

**VASIREDDY VENUGOPAL**
Senior Journalist, Financial Analyst

© Author

**ISBN 978-81-924128-0-1**

*First Edition:* **23rd October 2011**
*Second Edition:* **15th December 2011**
*Third & Updated Edition:* **24th April 2012**
*Fourth Edition:* **24th June 2012**

*For copies:*
All leading book stores including Visalaandhra, Navodaya, Navayuga, Telugu book house, Lalita book depo, Tagore publishing house, Sahitya Nilayam and major bus stations.

*Photo courtesy:*
All the images used in this book are taken from public domain. The copyright (if any) of these images belongs to their orginal publisher/ photographer/copyright holder as the case may be. Author claim no ownership to them.

*Cover Design & Page Layout*
**A. Thirupathaiah**

*Printed at*
**Om Sai Graphics,**
Narayanaguda, Hyderabad.

# ఈ 'బంగారం' ఎందుకంటే...

*బంగారాన్ని అర్థం చేసుకుంటే ప్రపంచాన్ని అర్థం చేసుకున్నట్టే! మనిషికి, పసిడికి అనుబంధం కనీసం ఆరు సహస్రాబ్దులది. ఈ ఆరు వేల ఏళ్లలో బంగారంకోసం ఎన్నో యుద్ధాలు జరిగాయి. ఇంకా జరుగుతున్నాయి.*

*నిజానికి మానవ నాగరికత విలసిల్లడానికి దోహదం చేసిన లోహం ఇనుము. కానీ.. తాను సాధించిన నాగరికతను నిలబెట్టుకోవడానికి, మునుముందుకు సాగడానికి మనిషికి అత్యంత అవసరమైన మరొక లోహం బంగారం! ఆ బంగారమే లేకపోతే, అనేక నాగరికతలు మట్టిగొట్టుకు పోయేవి. బంగారాన్ని, దాని విలువను సరిగ్గా అర్థం చేసుకున్న సమాజాలు, సామ్రాజ్యాలు, వ్యక్తులకు మాత్రమే చరిత్రలో మనుగడ సాధ్యమైంది.*

*అటువంటి బంగారం గురించి వివిధ కోణాల్లో వివరించే పుస్తకం లేని లోటును తీర్చే ప్రయత్నం ఇది. దీనిపై పాఠకుల అమూల్య అభిప్రాయాలకు, సూచనలు, సలహాలకు స్వాగతం. ఈ పుస్తకం ప్రతి తెలుగువారి ఇంటికి చేరాలన్నది రచయిత సంకల్పం. వివాహాది శుభకార్యాల్లో ఇదొక 'గిఫ్ట్ ఐటమ్'గా వుండాలన్నది రచయిత ఆకాంక్ష.*




**వాసిరెడ్డి వేణుగోపాల్ సీనియర్ జర్నలిస్టు. ఫైనాన్షియల్ మార్కెట్ల విశ్లేషకులు. గత పాతికేళ్లలో అనేక పత్రికలు, టీవీ చానళ్లలో పనిచేశారు. వేలాది వ్యాసాలు, సంపాదకీయాలు, కథలు, కవితలు రాశారు.**

*Postal Address:*
Vasireddy Venugopal
B-2, Telecom Qtrs,
Kothapet, Hyderabad-60
phone: 9000528717

*email:*
vasireddy.venugopal@gmail.com

*visit for gold updates:*
vasireddybooks.blogspot.com

*follow me:*
facebook.com/vasireddybooks



# విషయసూచిక


● **బంగారంపై ఎందుకీ మోజు? ................................ 9**

• బంగారం దైవిక శక్తికి సంకేతమా? • దేవుడిని మించిన దేవుడు బంగారం • లలితా మాత నగల ముచ్చట • బంగారానికి పేర్లు అనేకం • బంగారం ఒక జాతక యోగం • వేదమంత్రాలలో మార్మోగిన బంగారం • జనాలు మెచ్చే తెనాలి డిజైన్లు

● **తులం బంగారంలో తులం వుంటుందా? ........... 43**

• ప్యూర్ గోల్డ్ అంటే 100శాతం బంగారమా?
• పచ్చ బంగారం.. ఎర్ర బంగారం • రాళ్లు పొదిగితే ఎంత బంగారం వుండాలి • హాల్ మార్కింగ్‌తో ఎన్నో ఉపయోగాలు

• గుప్త నిధులు ఎక్కడ దొరుకుతాయి?

● **తులం బంగారం లక్ష కానున్నదా? ...................... 67**

• ప్రపంచం కొంప ముంచిన డాలరు • బుల్ మార్కెట్ మొదటిదశ • బేర్ మార్కెట్ • రెండో బుల్ మార్కెట్ • బంగారంపై ఎంత పన్ను చెల్లించాలి? • సంక్షోభ సంద్రంలో తెరచాప బంగారమే • పెట్టుబడికి పెద్ద అలంకారం బంగారం

• కట్నాల విషయంలో జాగ్రత్త • ఎంతవారలైనా కనకదాసులే

• విక్రమార్కుడి పసిడి సింహాసనం

● **ఎక్కడ కొనాలి? ఎలా కొనాలి? ........................... 111**

• నాణాలు ఎక్కడ దొరుకుతాయి? • గోల్డ్ లోన్స్‌తో జర జాగ్రత్త
• బంగారం దొంగతనం మహాపాపం

• ఏడాదికో తులం కొనడం వెరీ ఈజీ

● **బంగారం ఒక యవ్వన గుళిక ......................... 135**

• జ్ఞాపకశక్తిని పెంచే బంగారం • ఎముకలకు బంగారం ఎంతో బలం • బంగారంతో క్యాన్సర్ మటుమాయం • కంఠాభరణంతో నరదృష్టి దూరం • వడ్డాణంతో బంగారంలాంటి బిడ్డలు • అక్షయ తృతీయ, ధనత్రయోదశి • నిశ్చితార్థం ఉంగరం ఎలా తొడగాలి? • కంచిపట్టు జరీలో బంగారం ఎంత? • పట్టిందల్లా బంగారం.. విడిచిందల్లా బంగారం

• బంగారంపై పొడుపు కథలు • ప్రతి మనిషిలో అంతో ఇంతో గోల్డ్

● **పదేళ్లలో గనులన్నీ ఖాళీ! .................................. 167**

• బంగారాన్ని పసిగట్టే 'చీమలు'

• చిట్టీ డబ్బులతో ఏం చేయాలంటే...

● **చైనా ఆకలికి బంగారం హరీ!............................185**

• గోల్డ్ డిజైనింగ్‌లో కెరీర్ అవకాశాలు

● **కనకావని మన భరతావని ............................... 199**

**మరెన్నో ఆసక్తికర వివరాలు .... మీకోసం..**

# బంగారంపై
# ఎందుకీ మోజు?



**బంగారంపై  జనం ఇంతగా మోజుపడడానికి**
**బలమైన కారణాలు ఏమైనా వున్నాయా?**
**కేవలం నగలకోసమే బంగారం కొంటున్నారా?**
**ఏదో మర్మం లేకపోతే  మనిషి జీవితంలో ఇలా**
**బంగారం అంతర్భాగం అవుతుందా?**

ప్రస్తుత సమాజంలో కీలకాంశమైన
బంగారం వినియోగంపై రచించిన
'బంగారం' పుస్తకం నిజంగా బంగారం
లాంటిదే. ఇది బంగారం విషయంలో అనేక
సంశయాలను తొలగిస్తూ చేసిన రచన.
బంగారానికి వున్న విశిష్టతను, దాన్ని
కొనుగోలు చేసేందుకు అన్ని వర్గాలకు వున్న
అవకాశాలను, అవలంభించాల్సిన
విధివిధానాలను ఎంతో విశ్లేషణాత్మకంగా
వివరించిన పరిశోధనాత్మక పుస్తకం ఇది.
బంగారు ఆభరణాలపై జనంలో వున్న
మక్కువ, వాటి ధరలు ఆకాశాన్నెందుకు
అంటుతున్నాయి, అసలు బంగారం కొనడం
అవసరమా, ఎప్పుడు కొనాలి, తరుగు
లేకుండా వుంటుందా అనే పలు అంశాలతో
ఈ పుస్తకం రూపొందింది.

– ఈనాడు

బంగారంపై జనానికి ఎందుకంత మోజు అనే ప్రశ్నకు సమాధానం చెప్పడం చాలా కష్టం. జీవితంలో చిన్నమెత్తు బంగారమైనా కొనుక్కోలేకపోతే జీవితం వ్యర్థం అని జనం అనుకుంటారు. కనీసం పుస్తెల తాడు బంగారంతో లేకపోతే ఓ ఇల్లాలికి అంతకంటే నామోషీ మరొకటి వుండదు. చైన్లు, బ్రాస్‌లెట్‌లు కాకపోయినా, కనీసం ఉంగరం వేలికి ఓ బంగారపు ఉంగరం లేకపోతే సొసైటీలో ఏం గౌరవం దక్కుతుందని పురుషులు అనుకుంటారు. ధగధగ మెరిసిపోయే డూప్లికేట్ నగలు, రోల్డ్‌గోల్డ్ నగలు మార్కెట్‌లో బొచ్చెడన్ని దొరుకుతాయి. కానీ వాటిని తగిలించుకుని ఓ పెళ్లికో, పేరంటానికో వెళ్లగలమా?

వెళ్లవచ్చు.. వెళితే ఏం జరుగుతుందో తేలిగ్గా ఊహించనూవచ్చు. "ఆహా.. వచ్చిందండి మహారాణి.. పిచ్చిబంగారాన్ని దిగేసుకుని, ఎగేసుకుంటూ వచ్చింది" అని నలుగురూ మొహంమీదే నవ్విపోతారు. ఆ అవమానం భరించడంకంటే ఉరేసుకుని చావడం నయమనిపిస్తుంది. అంతగా నవ్వులపాలయ్యేకంటే ఉన్న ఒకటి రెండు గాజులో, ఓ నల్లపూసల గొలుసో అసలు సిసలు బంగారంతో చేసినవి వేసుకొని వెళ్లడం బెటరని, లేకపోతే అసలు వెళ్లకపోవడమే మంచిదని అనుకుంటారు. బతికినన్నాళ్లే కాదు, చచ్చిపోయే చివరి క్షణాల్లోనూ ఒంటిమీద బంగారం వుండాలని కోరుకుంటారు కానీ బోసిమెడతో వుండాలని ఎవరూ అనుకోరు. ఒంటిమీద బంగారంతో పుణ్యస్త్రీగా కన్నుమూయాలన్నది భారతీయ వివాహితకు వుండే బలమైన సెంటిమెంట్.

**నగలు దిగేసుకునేందుకే భారతీయులు బంగారాన్ని కొంటారనుకుంటే పొరపాటు. నిజానికి భారతీయులకు పుట్టినప్పటినుంచీ బంగారంతో అనుబంధం ప్రారంభమవుతుంది. ఒంటిమీద బంగారంతో పుణ్యస్త్రీగా కన్నుమూయాలన్నది భారతీయ వివాహితకు వుండే బలమైన సెంటిమెంట్.**



**పుట్టీపుట్టగానే బంగారానిదో, వెండిదో మొలతాడు చేయిస్తామని ముందుకొచ్చే చుట్టాలు ఎలాగూ వుంటారు. పుట్టిన బిడ్డకు చెవులు కుట్టించి, పోగులు తొడగడం తల్లిదండ్రులకు తప్పనిసరి. అక్కడ మొదలెడితే, అన్ని పేరంటాలు, పెళ్లిళ్లు బంగారంతో ముడిపడినవే. ఓ యువజంట ఒక్కటయితే, వరుడి వేలికి ఉంగరం, వధువు మెడలో మంగళసూత్రం బంగారంతో తయారుకావాల్సిందే. చంటి పిల్లలకు అన్నప్రాసన సమయంలో బంగారపు ఉంగరంతో అన్నప్రాసన చేస్తారన్నది మనం మరచిపోరాదు. అసలు అబ్బాయికి బొడ్డు కోసేటప్పుడే నెయ్యి, తేనె, బంగారంతో నాకించాలని మనుధర్మ శాస్త్రం చెబుతోంది.**

నిజానికి మనిషి చావుపుట్టుకలు రెండూ బంగారంతో ముడిపడిన కార్యాలే. మనిషి పుట్టినప్పుడు ఆనందంతో ఎంతగా బంగారపు ఆర్భాటం చేస్తారో, మనిషి చనిపోయినప్పుడు విచారంతో అంతే హంగామా చేస్తారు. చనిపోయిన మనిషి నోటిలో రవ్వంతయినా బంగారపు తునకను వుంచి అంతిమ సంస్కారాలు చేస్తే అదొక గౌరవం.

## ఎందుకంత పిచ్చి? ఇది కేవలం సెంటిమెంటేనా?

బంగారం అంటే జనం ఎందుకలా పడిచస్తారు? బంగారం లేకపోతే ఎవరన్నా ఏమన్నా అంటారనే, అనుకుంటారనే ఆత్మన్యూనతా భావంతో మాత్రమే జనం బంగారం కోసం ఎగబడుతుంటారా? కేవలం నగలుగా ధరించడానికి మాత్రమే బంగారం పనికొస్తుందా?

అదే నిజం అని కాసేపు అనుకుందాం.

కానీ, భారతదేశంలో బంగారంతో ఆభరణాలు తయారు చేసుకోవడం ప్రారంభమై ఇప్పటికి ఐదువేల సంవత్సరాలు దాటింది. ఇది కేవలం పురావస్తు పరిశోధకులు ఇప్పటిదాకా వెలికితీసిన ఆధారాల ప్రకారం చెబుతున్న లెక్క మాత్రమే. మన ప్రాచీన పురాణాలు, వేద గ్రంథాలు తిరగేస్తే, మన దేశంలో బంగారం చరిత్ర అంతకన్నా ప్రాచీనమైనదని తేటతెల్లం అవుతుంది.

కేవలం వందేళ్లలోనే అన్నీ మనం గుర్తుపట్టలేనంతగా మారిపోతున్నాయి.

కేవలం పదేళ్ల కాలంలోనే మనుషుల అలవాట్లు మారిపోతున్నాయి. సైన్స్, టెక్నాలజీలు అయితే కనీసం రోజుకో కొత్త ఆవిష్కరణతో దూసుకుపోతున్నాయి. వాటి స్పీడుకు అనుగుణంగా మరింత మోడర్న్‌గా జీవించడానికి, మరింత నాగరికంగా బతకడానికి మనిషి ఉరుకులు పరుగులు పెడుతున్నాడు.

కానీ ఈ పురాతన, 'అనాగరిక' పసిడి చుట్టూ ఇంకా ఈ ప్రదక్షిణలు ఎందుకు? ఎప్పుడో రాతియుగం చివర్లో కనిపెట్టిన బంగారం అంటే ఇంకా పడిచావడం మూర్ఖత్వం అనిపించుకోదా?

డబ్బులుంటే బైక్‌లు, కార్లు కొనుక్కోవాలి. సోఫాసెట్‌లు, డైనింగ్ టేబుల్స్ చేయించుకోవాలి. పాత ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషిన్లు అవతల పడేసి కొత్తవి తీసుకోవాలి. ఓల్డ్ టీవీలు వీధిలో పడేసి ప్లాస్మాలు, ఎల్‌సిడీలు అలంకరించుకోవాలి. శుభ ఘడియల్లో, ఆటో ట్రాలీలో, అట్టపెట్టెలో అవి ఇంటి గుమ్మం ముందు దిగుతుంటే... ఆ ఆనందమే వేరు. ఆసక్తితో, ఒకింత ఈర్ష్యతో తేరిపారచూసే ఇరుగుపొరుగు అమ్మలక్కల నోట్లో ఓ స్వీటు ముక్క కుక్కితే ఆ సంతోష క్షణాలు వెలకట్టలేనివి.

కానీ, జనం ఆ విలాసాలను, ఆ సంతోషాలను కాదనుకొని మరీ బంగారం ఎందుకు కొంటారు? ఆర్భాటంగా ప్రదర్శించి, దాబుగా బతకాల్సిన వస్తువులకంటే ముందుగా బంగారాన్ని ఎందుకు కొంటారు? ఇంట్లో వాళ్లకు మాత్రం చూపించి, గుట్టుగా బీరువాలో దాచిపెట్టేసే బంగారం కొనడంవల్ల జనానికి ఒరిగేది ఏముంటుంది?

ఇది నిజంగా పిచ్చి కాదా?

**భారతదేశంలో పెళ్లిళ్ల సీజన్‌లో బంగారానికి వుండే డిమాండ్ అందరికీ తెలిసిందే. వివాహ వేడుకలో బంగారం వాడే సంప్రదాయాన్ని పరిగణనలోకి తీసుకుని భారతదేశంలో ఎంత డిమాండ్ వుంటుందో ఉజ్జాయింపుగా చెప్పవచ్చు. సంవత్సరానికి సుమారు 80లక్షల వివాహాలు జరుగుతాయి. వివిధ ఆదాయ వర్గాల్లో బంగారం వినియోగ తీరును, పెళ్లిళ్ల సంఖ్యను పరిగణనలోకి తీసుకుంటే, 900నుంచి 1000టన్నుల బంగారానికి ఏటా డిమాండ్ వుంటుందన్నది ఒక అంచనా.**

## పిచ్చి కాకపోతే మరేమిటి?

బంగారం కొనేవాళ్లను చూస్తే కొంతమందికి అలాగే అనిపిస్తుంది. బంగారం కొనడం అంత పిచ్చిపని మరొకటి లేదనిపిస్తుంది. బంగారం కొనడంకంటే ఓ కోడిపిల్లను కొనుక్కోవడం బెటరని అనిపిస్తుంది. అదైతే పెద్దయ్యాక గుడ్లు పెడుతుంది. వాటిని పొదిగి పిల్లలు పెడుతుంది. వాటినుంచి మళ్లీ గుడ్లు, పిల్లలు వస్తాయి. కానీ బంగారంనుంచి ఏం వస్తుంది? ఏమీ రాదు. కొన్నప్పుడు అది ఎంత వుందో అంతే వుంటుంది. ఐదేళ్లో, పదేళ్లో దానిని వాడుకున్నాక, వేరే డిజైన్ చేయించుకుందామని స్వర్ణకారుడి దగ్గరికి, అంటే.. జనం పరిభాషలో కంసాలి దగ్గరికి వెళితే కొన్న రేటు కూడా రాకపోవచ్చు. తరుగుపోగా చేతిలోంచే ఎంతోకొంత సమర్పించుకోవాల్సి రావడం సహజం.

డబ్బులు చేతిలో వున్నప్పుడు పొలం కొన్నారనుకోండి. అందులో ఏటా పంట వస్తుంది. పంట అమ్ముకుంటే డబ్బులొస్తాయి. కౌలుకి ఇచ్చుకున్నా ఏటా రాబడి వుంటుంది. పొలం మీ చేతుల్లోనే వుంటుంది. కానీ క్రమం తప్పకుండా దానిపై ఏటా ఎంతో కొంత ఆదాయం వస్తుంది.

ఓ ఇల్లు కొన్నారనుకోండి. దానిపై నెలనెలా అద్దె వస్తుంది. ఆ ఇంట్లో మీరే వున్నారనుకోండి... ఆ అద్దె మందం మీకు మిగులుతుంది. అదే డబ్బులతో మీరు మంచి కంపెనీ షేర్లు కొన్నారనుకోండి. ప్రతి ఏడాది ఎంతో కొంత డివిడెండ్ మీ చేతికి అందుతుంది. ఏ ఐదేళ్లకో, పదేళ్లకో బోనస్ షేర్లు వచ్చాయంటే మీ పంట

**మానవాళి దైనందిన జీవితాల్లో బంగారం పాత్ర విడదీయలేనిది. ఆధునిక టెక్నాలజీలో బంగారాన్ని విరివిగా ఉపయోగిస్తున్నారు. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలోనే ఏటా 200 టన్నుల బంగారాన్ని ఉపయోగిస్తున్నారు. బంగారం ఉపయోగించకుండా పనిచేయండి అని ఆ పరిశ్రమలోని ఇంజనీర్‌కు చెప్పారనుకోండి.. బంగారాన్ని వాడకూడదంటే, ఐటీ, ఆడియో విజువల్ సహా అనేక ఇండస్ట్రీలను వెంటనే మూసివేసుకోవాల్సిందేనని టక్కున సమాధానం వస్తుంది.**



**బంగారంతో భారతదేశం ఎంతో పెనవేసుకుపోయినప్పటికీ ఏనాడూ ఎగుమతి చేయలేదు. కానీ తెల్లదొరలు దౌర్జన్యంతో దోచుకెళ్లారు. భారతదేశం ఏనాడూ బంగారం గనులపై దృష్టి కేంద్రీకరించలేదు. కర్ణాటకలోని కోలార్ గనినుంచి ఉత్పత్తి నామమాత్రమే. అదే రాష్ట్రంలోని హట్టినుంచి వెలికి తీస్తున్నదీ అంతంత మాత్రమే. మన దేశంలో మొత్తం ఉత్పత్తి ఏడాదికి రెండు టన్నులే.**

పండినట్టే. అంతెందుకు.. నికరంగా నిర్దిష్ట వడ్డీ రేటు ఇచ్చే బ్యాంకు ఫిక్స్డ్ డిపాజిట్లు, పోస్టాఫీస్ సేవింగ్స్ పథకాలు, ఇందిరా వికాస్ పత్రాలులాంటివి బోలెడన్ని వున్నాయి. ఈ విషయాలన్నీ జనానికి తెలియనివి కావు. అయినప్పటికీ ఇవన్నీ కాదనుకొని బంగారం కొనడం చాలామంది దృష్టిలో పిచ్చిపనే.

## బంగారంలో వున్న మర్మమేమిటి?

ఏదో నూటికొకరికి పిచ్చి అంటే మనం గుడ్డిగా నమ్మేయగలం. కానీ నూటికి తొంభై తొమ్మిది మందికి పిచ్చి అంటే, ఆ మాట అన్నవాళ్లను అనుమానించాలి. యావత్ ప్రపంచంలో కోటానుకోట్ల జనం, కనీసం ఐదు వేల సంవత్సరాలుగా బంగారం అంటే పడిచస్తుంటే, దానిని పిచ్చి అని ఎలా అనుకోగలం? ఇన్ని శతాబ్దాలలో ఎన్నో నాగరికతలు మారాయి. మానవుడి జీవనశైలే మునుపటికి ఇప్పటికి గుర్తుపట్టలేనంతగా మారిపోయింది. కానీ బంగారం విషయంలో మాత్రం శతాబ్దాల నాటి అదే అనుబంధం ఇప్పటికీ కొనసాగుతోందంటే, అందులో ఏదో మర్మం వుందన్నమాట. అన్ని వస్తువులు, ఆస్తులను మించిన విలువ ఏదో అందులో వుందన్నమాట. బంగారంలో వున్న ఆ మాయ ఏమిటో, ఆ మర్మమేమిటో మనం తెలుసుకుని తీరాలి. శతాబ్దాలుగా అది ఎందుకు వన్నె తరగడం లేదో తెలుసుకుని తీరడం మన బాధ్యత. అంత ఘన చరిత్ర కలిగిన బంగారాన్ని ఓ చిన్నమెత్తయినా కలిగివుండడం ఓ చారిత్రక కర్తవ్యం!

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Bangaram+Revised+Edition](http://kinige.com/book/Bangaram+Revised+Edition)**

* * *